జీవో 40 అమలు చేయాలని ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

బల్దియా ఎదుట సీఐటీయూ ధర్నా

వరంగల్, మే 17 : మున్సిపల్ కార్మికులకు వెయ్యి రూపాయలు పెంచుతూ 2023 మే 1న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 40 వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జీవో 40 అమలు చేయాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెంచిన జీతం చెల్లించకుండా కార్పొరేషన్ అధికారులు కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులందరికీ వెయ్యి రూపాయలు పెంచిన వేతనం చెల్లించాలన్నారు. ఏప్రిల్ నెల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే కార్పొరేషన్ దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సింగారపు బాబు, జన్ను ప్రకాశ్, సుద్దాల కుమార్, అర్జున్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

హనుమకొండ చౌరస్తా, మే 17 : అమరజీవి మద్దికాయల ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. మే 12వ తేదీన మచ్చాపూర్ వద్ద ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం, స్తూపం పునర్నిర్మాణ ప్రారంభ సభ విజయవంతంగా జరిగిందన్నారు. వరంగల్‌లో ఓంకార్ స్మృతివనం కోసం 2 ఎకరాలు కేటాయించి, కాంస్య విగ్రహాన్ని పెట్టాలని, వరంగల్–నర్సంపేట రహదారికి ఆయన పేరు పెట్టాలన్నారు. నర్సంపేటలో స్మారక పార్కు ఏర్పాటు చేయాలని, నర్సంపేట మెడికల్ కాలేజీ, వల్లభ్‌నగర్ క్రీడా స్టేడియానికి ఓంకార్ పేరు పెట్టాలన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై కాంస్య విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి పాల్గొన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్

సర్టిఫికెట్ అందుకుంటున్న చైర్మన్ మార్నేని

హనుమకొండ చౌరస్తా, మే 17 : వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌కు ఐఎస్‌వో జారీ చేసిన సర్టిఫికెట్‌ను తెలంగాణ రాష్ట్ర కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల్లో బ్యాంకు పాలకవర్గం, ఉద్యోగుల సహకారంతో వ్యవసాయ రుణాలు అందిస్తూ రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలచినందుకు ఐఎస్‌వో సర్టిఫికెట్ వచ్చిందన్నారు. కార్యక్రమంలో టీజీ క్యాబ్ ఎండీ కృష్ణారావు, ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ బోజారెడ్డి, ఐఎస్‌వో మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య ఉన్నారు.

సీడ్స్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

పరకాల, మే 17 : సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ అసోసియేషన్ పరకాల అధ్యక్షుడిగా గందె వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలో జరిగిన సమావేశంలో పరకాల పట్టణ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శివాజీ, కోశాధికారిగా ఎర్ర లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగర్ల వెంకటేశ్వర్లు నూతన కమిటీని అభినందించారు. అనంతరం గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతులకు మేలైన విత్తనాలు అందేలా కృషి చేస్తానన్నారు. సంఘ బలోపేతానికి పాటు పడతానన్నారు.

స్విమ్మింగ్‌పూల్ పనులు త్వరగా పూర్తి చేయాలి

మేయర్ గుండు సుధారాణి

స్విమ్మింగ్‌పూల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మే 17 : కార్పొరేషన్ ఆవరణలోని ఇండోర్ స్టేడియం సమీపంలో చేపట్టిన స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలన్నారు. శనివారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కౌన్సిల్‌లోని ఇంటీరియల్, టైల్స్ డిజైన్‌ను పరిశీలించి సూచనలు చేశారు. ఇండోర్ స్టేడియం సమీపంలో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించి ఆక్వా కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఈఈ రవికుమార్, మాధవీలత, డీఈ కార్తీక్ రెడ్డి, ఏఈ రాగి శ్రీకాంత్, నరేశ్ పాల్గొన్నారు.

జల్ హీ అమృత్ లక్ష్యాలు సాధించాలి..

జల్ హీ అమృత్ లక్ష్యాలు సాధించాలని మేయర్ ఆదేశించారు. కార్పొరేషన్‌లో కమిషనర్ అశ్వినితో కలిసి జల్ హీ అమృత్ నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0లో భాగంగా స్టార్ రేటింగ్ ర్యాంక్ ప్రకారం గ్రేటర్ కార్పొరేషన్‌కు రూ. 3 కోట్లు కేటాయించిందన్నారు. అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని 5,15 ఎంఎల్‌బీ ఎస్‌టీపీలలో ఆన్‌లైన్ కంటిన్యూయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓసీఈఎంఎస్) ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌టీపీ భవనాలపై ప్రతి రోజు 70 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ ఎనర్జీ ప్యానళ్ల యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. 15 ఎంఎల్‌డీ ఎస్‌టీపీలో మురుగునీరు శుద్ధి చేసి పరిశ్రమలకు పంపించాలన్నారు. నగరంలో తాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. సమావేశంలో ఈఈ సంతోష్‌బాబు, స్మార్ట్‌సిటీ పీఎంసీ ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

సోమిడి చౌరస్తాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్న సీఐ సుధాకర్‌రెడ్డి

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలది కీలకపాత్ర

కాజీపేట, మే 17 : నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. 62వ డివిజన్ సోమిడిలో 'నేను సైతం పోలీస్ ప్రోగ్రాం'లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను శనివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను సీఐ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోమిడికి చెందిన జక్కుల రవీందర్ సకారంతో తొమ్మిది ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఎస్సైలు శివకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన బార్ కౌన్సిల్ సభ్యుడు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న జయాకర్

వరంగల్ లీగల్, మే 17 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయిని శనివారం బార్ కౌన్సిల్ సభ్యుడు జయాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో వారిని కలిసి తెలంగాణ న్యాయవాదులు పక్షాన శుభాకాంక్షలు తెలిపినట్లు జయాకర్ తెలిపారు.

అలరించిన సాహిత్య సంగీత సమ్మేళనం

పోచమ్మమైదాన్, మే 17 : హనుమకొండలోని డాక్టర్ జగదీశ్‌బాబు కళా నిలయంలో శనివారం నిర్వహించిన కవిగాయక సాహిత్య సంగీత సమ్మేళనం అలరించింది. తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సమాఖ్య, ఏకశిల కరోకే క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మత సామరస్య, సంస్కృతుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రవాద పైశాసిక చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, రహెమాన్ కరోకే విధానంలో పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ప్రముఖ కవి సిరాజుద్దీన్, అరవింద నరసింహస్వామి దంపతులు, శిల్ప, స్వప్న ప్రేమానురాగాలపై కవితలు వినిపించారు. అనంతరం సాహితీవేత్త గొబ్బెట సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు.

గుణాత్మక విద్యపై ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలి

మాట్లాడుతున్న డీఈవో వాసంతి

హనుమకొండ చౌరస్తా, మే 17 : రాబోయే విద్యా సంవత్సరం నుంచి గుణాత్మక విద్యపై ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని డీఈవో వాసంతి అన్నారు. జిల్లాలో ఐదు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ మొదటి దశ శనివారం పూర్తయింది. సుమారు 500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ శిక్షణ ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తాము నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం : ఎస్ఈ

నయీంనగర్, మే 17 : కాంగ్రెస్ పాలనలో కరెంట్ పోవడం రివాజుగా మారింది. మంత్రి కొండా సురేఖ ప్రెస్ మీట్‌లో మరోసారి ఇదే జరిగింది. శుక్రవారం రాంనగర్‌లోని తన నివాసంలో మీడియా ప్రతినిధులతో కమీషన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకునే ప్రయత్నంలో నాలుగున్నర నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని 'నమస్తే తెలంగాణ' వార్తను ప్రచురించింది. కాగా, సిబ్బంది మంత్రి కొండా సురేఖ ఇంట్లో ఉన్న ఏంసీబీని మార్చినట్లు హనుమకొండ ఎస్ఈ మధుసుధన్‌రావు తెలిపారు. రాత్రిపగలు లేకుండా అహర్నిషలు నిబద్ధతతో పని చేస్తున్నారని, వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు.

మార్కెట్‌లోకి నయా కియా కారెన్స్ క్లావిస్ కారు

వరంగల్, మే 17 : దేశంలో ప్రీమియం కార్ల తయారీ కంపెనీ కియా మోటర్స్ తయారు చేసిన కొత్త మోడల్ కారును మార్కెట్‌లోకి విడుదల చేశారు. శనివారం నగరంలోని మాలిక్ కియా షో రూంలో న్యూ కియా కారెన్స్ క్లావిస్ కారును గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అజీజ్‌ఖాన్ అవిష్కరించారు. ఈ కారు సరికొత్త హంగులు కలిగి ఉన్నదని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వరంగల్‌లోని మాలిక్ కియా షోరూంలో సేల్స్‌తో పాటు సర్వీస్, బాడీషాప్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఎండీ కిరణ్ మాలిక్ తెలిపారు. కార్యక్రమంలో సేల్స్ హెడ్ గంజి సంజీవ్, మేనేజర్ పసుల ప్రసాద్ పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి కియా కొత్త మోడల్ కారును విడుదల చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్

పేదల హక్కుల సాధనకు సీపీఐ పోరాటం

కాజీపేట, మే 17 : పేద ప్రజల హక్కుల సాధన కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్ అన్నారు. కాజీపేట చౌరస్తాలో సీపీఐ జిల్లా సమితి రెండో మహా సభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ఈ నెల 26,27 తేదీల్లో జరిగే జిల్లా రెండో మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. గుడిసెలు వేసుకుని నివాసముంటున్న వారి కోసం నిరంతర భూ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, కార్యవర్గ సభ్యుడు మునియాల భిక్షపతి, సహాయ కార్యదర్శి వేల్పుల సారంగపాణి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలి

కాజీపేట, మే 17 : సమాజంలోని ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని సఖీ అడ్మిన్ హైమావతి సూచించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న మహిళలకు కౌన్సెలింగ్, న్యాయం, పోలీస్, వైద్యం, తాత్కాలిక వసతి తదితర సేవలు అందిస్తామని తెలిపారు. సఖీ కేంద్రం 24 గంటలు పనిచేస్తుందని, సమస్యలో ఉన్న మహిళలు 181 హెల్ప్‌లైన్, చైల్డ్‌లైన్ 1098, 0870–2452112, 7382983088 నంబర్లలో సంప్రదించి తక్షణమే సహాయం పొందొచ్చని తెలిపారు. సఖీ కేస్ వర్కర్ అనూష పాల్గొన్నారు.

అకాల వర్షం.. రైతన్న ఆగమాగం

వర్షానికి నిలిచిన నీటిని తోడుతున్న బాలుడు

పరకాల, మే 17 : అకాల వర్షాలతో రైతులు ఆగమాగమవుతున్నారు. చేతికి అంది వచ్చిన ధాన్యం వర్షానికి తడిచిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక పక్క కాంటాలు కాక.. మరో పక్క బార్దాన్ అందుబాటులో లేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రైతులు యూరియా వినియోగం తగ్గించాలి

బ్రోచర్ విడుదల చేస్తున్న శాస్త్రవేత్త దిలీప్‌కుమార్

హసన్‌పర్తి, మే 17 : రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త దిలీప్‌కుమార్ సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని జయగిరిలో శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన ఎరువులు అవసరం ఉన్నంత వరకే వాడి, పంట మార్పిడి చేయాలని సూచించారు. అలాగే రైతులు జాతీయ రైతు గుర్తింపు కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విశ్వతేజ, వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రటరీ రవీందర్ పాల్గొన్నారు.

ఉర్సుకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న దర్గా పీఠాధిపతి

దామెర, మే 17 : ఓగులాపురం సమీపంలోని సైలానీబాబా దర్గాలో ఈ నెల 21, 22వ తేదీల్లో జరిగే ఉర్సు గంధం జాతరకు రావాలంటూ శనివారం దర్గా పీఠాధిపతి మహ్మద్ అబ్దుల్ హమీద్ షామియా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, అబ్దుల్ రషీద్, సయ్యద్ మసూద్ పాషా, ఉబేద్‌బాబా పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు

ఎల్కతుర్తి, మే 17 : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుష్మిత చెప్పారు. శనివారం మండలంలోని దామెర గ్రామానికి చెందిన రైతులు చల్లా సమ్మిరెడ్డి, మహిపాల్‌కు చెందిన ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. రైతులను సాగు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతానికి 2 కొనుగోలు కేంద్రాలను భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ప్రశాంతంగా కేయూ ఎంబీఏ పరీక్షలు

బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ రామచంద్రం

హనుమకొండ చౌరస్తా, మే 17 : కాకతీయ విశ్వవిద్యాలయ ఎంబీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ తెలిపారు. శనివారం జరిగిన పరీక్షలకు మొత్తం 2,100 మందికి 1950మంది విద్యార్థులు పరీక్ష (93 శాతం) రాసినట్లు పేర్కొన్నారు. క్యాంపస్‌లోని కామర్స్ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కామర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ అమరావేణి, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు ఆసిం ఇక్బాల్, ప్రగతి తదితరులు ఉన్నారు.

దూరవిద్యా బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ పరీక్ష కేంద్రం సందర్శన..

కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రంలో జరుగుతున్న బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ పరీక్షల తీరుతెన్నులను రిజిస్ట్రార్ రామచంద్రం పరిశీలించారు. ఆయన వెంట పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, దూరవిద్యా కేంద్ర సంచాలకులు సురేశ్‌లాల్, వెంకయ్య, అదనపు పరీక్షల నియంత్రణాధికారి పద్మజ, సీతారాం ఉన్నారు.

క్రైం ఏసీపీ కిరణ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



సుబేదారి, మే 17 : వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైం ఏసీపీగా నియామకమైన కిరణ్‌కుమార్ వరంగల్ సీసీఎస్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపీని క్రైం విభాగ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, మే 17 : పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. 62వ డివిజన్ సోమిడి హనుమాన్ గుడి ప్రాంతంలో రూ.40 లక్షలతో చేపట్టే అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన శనివారం మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ప్రారంభించారు. సోమిడిలో బతుకమ్మ ఆడుకునే చెరువును పునరుద్ధరించాలని స్థానికులు కోరగా, వెంటనే అధికారులతో కలిసి ఆయన చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. అసంపూర్తిగా ఆగిన సోమిడి– కాజీపేట రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ప్రతి ఏటా బతుకమ్మ పండుగ రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెరువు పునరుద్ధరణకు కావాల్సిన నిధులు వెంటనే మంజూరు చేసి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని, మేయర్, కమిషనర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

BUSINESS OFFER

★ Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740.
NT-000

HOUSE FOR SALE

★ South East H.No. 35-1-43, 190 Sq.yds. Near Gopalpur Krishnaveni Talent School. Contact Cell: 9908865582.
NTW-000

FINANCIAL SERVICES

★ Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జిల్లాకు రెండు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు

ఆత్మకూరులో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆత్మకూరు, మే 17 : జిల్లాలో రెండు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు రూ.64లక్షలు కేటాయించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని తిరుమలగిరి, ఆత్మకూరు గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరులో ఒక కేంద్రం, హసన్‌పర్తి మండలంలో మరో యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందు కోసం ఆత్మకూరులో స్థలాన్ని పరిశీలించామన్నారు. ఇక్కడి యూనిట్‌కు ఆత్మకూరు, దామెర, శాయంపేట, పరకాల, నడికూడ మండలాలను సమీకృతం చేస్తామని తెలిపారు.

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి..

ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అన్నారు. శనివారం ఆత్మకూరు, తిరుమలగిరి గ్రామాల్లోని నర్సరీలు, వర్షపు నీటి సేకరణ నిర్మాణాల (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం మొదలయ్యే సరికి మొక్కలను పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. జీపీలో 100 నుంచి 300 వరకు కూలీలు ప్రతిరోజూ పని చేసేలా చూడాలన్నారు. రూ.250 కంటే తక్కువ పని చేయొద్దని కూలీలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, డీటీసీ శ్రీధర్, ఈసీ రాము, టీఏ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, అనూష, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్, సిబ్బంది రాంబాబు, రాజేశ్వర్‌రావు, నరేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్

కాజీపేట, మే 17 : ప్రస్తుతం మారుతున్న జీవన విధానంతో పాటు ఒత్తిడి, ఆందోళన కారణంగా రక్తపోటు కేసులు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాథ్ అన్నారు. కాజీపేట పట్టణంలోని సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి ఆహారపు ఆలవాట్లు, వ్యాయామంతో రక్త పోటును నియం